
VISION
To prepare the youth of this rural area for a bright future in this globalised world training them in knowledge and skills that can make them highly qualified human resources and to give a value base to their education to make them responsible citizens.
A.G. & S.G. Siddhartha Degree College of Arts & Science Vuyyuru.
GOALS
GROUND FLOOR
PRINCIPAL ROOM
ADMN.OFFICE
GROUND FLOOR
I.Q.A.C.
CONTROLLER OF
Google
2-88, Shivalayam Rd, Vuyyuru, Andhra Pradesh 521165, India
21 Feb 2020, 12:03 PM
Haze
30 °C
86 °F

చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం 10 ఉచిత బస్సుల సౌకర్యం కల్పించారు. శ్రీస్ప్లాష్ స్వచంధ సంస్థ ఏలూరు వారి సౌజన్యంతో పులిహోర, కట్టి పొంగలి, దద్దోజనం భక్తులకు పంపిణీ చేశారు.

# మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషను మరువొద్దు

ఉయ్యూరు, ఫిబ్రవరి 21: మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషలను ఎన్నటికి మరువొద్దని స్థానిక ఎజి అండ్ ఎస్‌జి సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ అన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసిన ఆయన మాతృభాషను విస్మరించడం అంటే మన సంస్కృతీ, సంప్రదాయాలను మరచినట్లేనన్నారు. డైరెక్టర్ జీజేపీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ జీవితంలో తెలుగు, జీవనం కోసం ఇంగ్లీషు మాధ్యమాలను పఠించాలని సూ చించారు. మాతృభాష ద్వారానే భావ వ్యక్తీకరణ సులభతరం అవుతుందని చె ప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పా ల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ బాలకృష్ణ

# మాతృభాషా పరిరక్షణ అందరి బాధ్యత



తెలుగుతల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏజీఅండ్ఎస్‌జీఎస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ

**ఉయ్యూరు, ఫిబ్రవరి 21:** కన్నతల్లితో సమానమైన మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కళాశాలలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషపై అందరికీ ప్రేమాభిమానం ఉండాలని వారన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు పంచాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహూమతులు అందజేశారు. తెలుగుశాఖ అధిపతి జి.శ్రీనివాస్, ఎండీ నూర్, నాగప్రసాద్ ఇతర అధ్యాపకులు పాల్గొని తెలుగుభాష గొప్పదనాన్ని వివరించారు.

# వర్గ పోరాటంలో అంతిమ విజయం కార్మికులదే